

వ్యావహారిక భాషోద్యమానికి మూలపురుషుడు
- గిడుగు వెంకట రామమూర్తి


# జనస్వరం
అక్షరమే ఆయుధం

www.janaswaram.com


**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.
మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com
మొబైల్ నెంబర్ : 9642067900


సంపుటి : 1 | సంచిక : 58 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (5-9-2021) | పేజీలు : 6

/ janaswaramNEWS / 9642067900


## “జనస్వరం” బలంగా ఎదగాలి

**- రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు తమ్మిరెడ్డి శివశంకర్ రావు, బొలిశెట్టి సత్యనారాయణ**



**విశాఖ, (జనస్వరం) :** ఉత్తరాంధ్ర జనసేన పార్టీ కార్యాలయంలో పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా జనస్వరం న్యూస్ రూపొందించిన మ్యాగజైన్ విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమం రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు తమ్మిరెడ్డి శివశంకర్ రావు, బొలిశెట్టి సత్యనారాయణ చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. శివశంకర్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ భావజాలాన్ని అర్థం చేసుకున్న జనసైనికుడు ఒక వెబ్ మీడియా ప్రారంభించడం ఆనందదాయకమన్నారు. రాష్ట్రంలో జరిగే ప్రతి

మిగతా 2లో...

## రాష్ట్రంలో రహదారులు మృత్యుద్వారాలుగా మారాయి

**- #JSPForAP_Roads హ్యాష్ ట్యాగ్ ద్వారా రెండున్నర కోట్ల మందికి మన రోడ్ల దుస్థితి చేరింది**
**- 6.2 లక్షలకుపైగా ట్వీట్లు వచ్చాయి**
**- జనసేన అధినేత పవన్ కళ్యాణ్**

**అమరావతి, (జనస్వరం) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రోడ్ల అధ్వాన్న పరిస్థితిని ప్రజలు, ప్రభుత్వం ముందుకు తీసుకెళ్లాలని జనసేన పార్టీ #JSPForAP_Roads హ్యాష్ ట్యాగ్‌తో మూడు రోజుల పాటు చేపట్టిన ఉద్యమం విజయవంతమైందని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. లక్షలాది మంది ఈ ఉద్యమంలో పాల్గొని తమ ప్రాంతాల్లోని రోడ్లు ఏ విధంగా పాడైపోయి... ఎంత అధ్వాన్న స్థితిలో ఉన్నాయో తెలియజేశారన్నారు. రాష్ట్ర నలుమూల నుంచి రోడ్ల దుస్థితిని తెలియజేస్తూ శనివారం మధ్యాహ్నాంకి దాదాపు 6 లక్షల 20 వేల ట్వీట్లు చేశారు. సోషల్ మీడియా ద్వారా దాదాపు రెండున్నర కోట్ల మంది ప్రజల ముందుకు ఈ సమస్యను తీసుకెళ్లగలిగాం, రాష్ట్రంలో ప్రతి జిల్లాల్లో రోడ్లు ఛిద్రమైపోయి ఉన్నాయి. సోషల్ మీడియాలో వచ్చిన ఫోటోలు, వీడియోలు చూశాను. కృష్ణా జిల్లా పామర్రు, పెడన నియోజకవర్గాల్లో రోడ్లు, విశాఖ జిల్లా పెందుర్తి నియోజకవర్గంలో రోడ్లు, అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గంలో రోడ్లు ఎంత అధ్వాన్నంగా ఉన్నాయో ఫోటోలతో సహా పోస్టులు చేశారు. తూర్పు గోదావరి జిల్లా



కడియం ప్రాంతంలో అయితే పెద్ద పెద్ద గుంతలతో నీళ్లు నిండి పైరు వేసుకునేలా రోడ్లు తయారయ్యాయి. ఆ జిల్లాలోనే ఈ రోజు ఏజెన్సీ ప్రాంతంలో గోకవరం నుంచి గుర్రేడు – పాతకోట వెళ్తున్న ఆర్టీసీ బస్సుకి రోడ్డుపై ఉన్న గుంతలు కారణంగా రన్నింగ్ లోనే వెనక చక్రాలు ఉడిపోయాయి. బస్సులో ఉన్న 25 మంది ప్రయాణికులు తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. ఇక నెల్లూరు జిల్లా గూడూరు నియోజకవర్గంలో గజానికో గొయ్యి కనిపిస్తోంది. మనిషి కూర్చోనేంత గోతులు ఉన్నాయి. ప్రకాశం జిల్లా చీమకుర్తి ప్రాంతంలో రోడ్లు దారుణంగా ఉన్నాయి. అది ముఖ్యమైన కూడలి. గ్రానైట్ తరలించే వాహనాలు ఎక్కువగా వెళ్తుంటాయి. పశ్చిమగోదావరి జిల్లా దెందులూరు రహదారి పరిస్థితి గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది. వైఎస్ఆర్ కడప జిల్లా రాజంపేటలో అయితే రహదారులు నరకకూపంలా మారాయి. కనీసం సొంత జిల్లాలో అయిన రోడ్లకు మరమ్మతులు చేయించలేకపోయారు.

మిగతా 2లో...

## అట్టహాసంగా “జనస్వరం” మ్యాగజైన్ విడుదల

**- విజయవాడలో నగర అధ్యక్షుడు పోతిన మహేష్ చేతుల మీదుగా ఆవిష్కరణ**



**విజయవాడ, (జనస్వరం) :** 2019 ఎన్నికల తరువాత నుంచి నేటి వరకు జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీని ఏ విధంగా ప్రజల్లోకి తీసుకువెళ్లారో, పార్టీ బలోపేతం దిశగా వేసిన అడుగుల గురించి ఈ మ్యాగజైన్‌లో పొందుపరిచారు. ఈ పుస్తకాన్ని గురువారం పవన్ కళ్యాణ్ పుట్టిన రోజున జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షుడు పోతిన మహేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోతిన మహేష్ మాట్లాడుతూ జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పుట్టినరోజున ఈ పుస్తకం విడుదల చేయటం చాలా ఆనందంగా ఉందన్నారు. జనస్వరం వారపత్రికలో జనసేన పార్టీ చేపట్టే

మిగతా 2లో...



నెల్లూరు



అనంతపురం



తాడేపల్లిగూడెం



అగనంపూడి



హైదరాబాద్





కైకలూరు



భీమవరం



కర్నూలు



భీమిలి



పెసర్లంక



తిరుపతి

(మొదటిపేజీ తరువాయి)

## రాష్ట్రంలో రహదారులు మృత్యుద్వారాలుగా మారాయి

వైఎస్ఆర్ పేరును అవమానించేలా జిల్లాలో రోడ్ల పరిస్థితి ఉన్నాయి. తిరుపతి ప్రాంతంలో రహదారులు పాడైపోయి ఉన్నాయి ఆ మరమ్మతులకు నిధుల కోసం పార్టీ శ్రేణులు భిక్షాటన చేసి తమ నిరసన తెలిపాయి.

**అందరికీ ధన్యవాదాలు**

రాష్ట్రంలో రహదారులు మృత్యు ద్వారాలుగా మారాయి. అడుగుకో గుంత.... గజానికో గొయ్యిలా తయారై ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరచి పాడైన రోడ్లను వెంటనే మరమ్మతులు ప్రారంభించి ప్రజల ప్రాణాలు కాపాడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. రోడ్ల దుస్థితిని ప్రజలకు, ప్రభుత్వానికి తెలియజేద్దాం అనే ఒకే ఒక్క పిలుపుతో ఈ ఉద్యమంలో పాల్గొన్న జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలకు, ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

## "జనస్వరం" బలంగా ఎదగాలి

జనసేన న్యూస్‌ను పబ్లిష్ చేయడం గర్వకారణం. ఈ మ్యాగజైన్ రానున్న రోజుల్లో మరింత బలంగా ఎదగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. సత్యనారాయణ మాట్లాడుతూ జనసైనికులే నా మీడియా అని చెప్పిన పవన్ కళ్యాణ్ భావజాలంతో జనస్వరం న్యూస్ ప్రారంభించడం మార్పుకు సంకేతమన్నారు. జనసేన పార్టీకి ఇలాంటి యువతే బలం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సెల్ ఛైర్మన్ డా. బొడ్డేపల్లి రఘు, వన్నెంరెడ్డి సతీష్ కుమార్, శివ ప్రసాద్, పీలా రామకృష్ణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా "జనస్వరం" మ్యాగజైన్ విడుదల

కార్యక్రమాలు, ప్రజాసమస్యలు, ప్రజాజీవితలను మెరుగుపరిచే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ఆయన తెలియజేసారు. ప్రజలందరూ కూడా జనస్వరం వారపత్రికను ఆదరించి, ప్రజాసమస్యలను పరిష్కరించే ముందుకు వెళ్తున్న ఈ పత్రికకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. జనస్వరం అంటే ప్రజాస్వరం అని అన్నారు. అనంతరం పవన్ కళ్యాణ్ 50వ పుట్టినరోజు వేడుకల గురించి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ కి విజయవాడ జనసేన పార్టీ తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాజకీయాల్లో మార్పు రావాలని, మార్పు కోసం యువత రాజకీయాల్లో పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని, ఒక ఓటమితో పార్టీ ఆగిపోదాని, ప్రజాసమస్యలపై బలమైన గొంతుకగా జనసేనని కృషిస్తూ, వాటి పరిష్కారానికి ముందుకు సాగుతున్నారన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలు జనసేన పార్టీకి అండగా నిలబడి ఈ రాష్ట్రంలో అత్యున్నత స్థాయికి చేర్చాలని, అందుకు భగవంతుడు ఆశీస్సులు కూడా పవన్ కళ్యాణ్‌పై ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన కార్యకర్తకు ఆర్థిక సాయం



**ఆత్మకూరు, (జనస్వరం) :** ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన అనంతసాగరం మండలం, మంగుపల్లి గ్రామానికి చెందిన జనసేన క్రియాశీలక కార్యకర్త కానుకల శ్రీనివాస్‌కి, ఆత్మకూరు జనసేన పార్టీ తరపున జిల్లా సంయుక్త కార్యదర్శి పూసల నాగమల్లేశ్వరరావు ద్వారా పది వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. వారు మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రవేశ పెట్టి న క్రియాశీలక సభ్యత్వం ద్వారా జనసేన కార్యకర్తలకు ప్రమాద భీమాను కల్పించారు. కార్యకర్తలకు ఎటువంటి ప్రమాదములోనైనా గాయపడిన, చనిపోయిన భీమా ద్వారా డబ్బులు ఇవ్వడం జరుగుతు ఒదన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గ ఇంఛార్జ్ నలిశెట్టి శ్రీధర్, జనసైనికులతో కలసి పాల్గొన్నారు.


## జనసేన ఎన్నారై సేవా సమితి కువైట్ సేవలు అభినందనీయం

### వడ్రాణం మార్కండేయ బాబు



**గుంటూరు, (జనస్వరం) :** జనసేన ఎన్నారై సేవా సమితి కువైట్ అధ్యక్షులు రామచంద్ర నాయక్ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ జన్మదిన మాసోత్సవాలలో భాగంగా శనివారం ఉదయం బుడంపాడు గ్రామంలోని ఇన్నయ్య నగర్ లో నిరుపేద మహిళలకు బియ్యం, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి వడ్రాణం మార్కండేయ బాబు, 16వ డివిజన్ కార్పోరేటర్ దాసరి లక్ష్మీ దుర్గా, గుంటూరు జిల్లా లీగల్ సెల్ ఛైర్మన్ అమ్మినాయుడు, పార్టీ నాయకులు ఉప్పు వెంకట రత్తయ్య, పార్టీ నాయకులు చింతా రేణుకా రాజు విచ్చేశారు. నిరుపేద మహిళలకు ఉచితంగా బియ్యం, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మార్కండేయ బాబు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ మీద అభిమానం, పార్టీ బలోపేతానికి విశేష కృషి చేస్తున్న జనసేన ఎన్నారై సేవా సమితి కువైట్ సేవలు అభినందనీయమన్నారు. లాక్ డౌన్ సమయంలో కువైట్ నుండి ప్రత్యేక విమానాల ఏర్పాటు చేసి కువైట్ లో నివసిస్తున్న భారతీయులను స్వస్థలాలకు క్షేమంగా చేర్చడం ఎంతో గొప్ప కార్యకమని, ప్రభుత్వాసుపత్రులకి ఆక్సిజన్ కాన్సంట్రేటర్లు, వివిధ ప్రాంతాలలో మాస్కులు, నిత్యావసర వస్తువులు పంపిణీ స్ఫూర్తిదాయకం అని బాణవతి రామచంద్ర నాయక్, పగడాల అంజన్ కుమార్, దండు చంద్రశేఖర్, కంచన శ్రీకాంత్, మాదాసు నరసింహలను అభినందించారు. 18వ డివిజన్ కార్పోరేటర్ దాసరి లక్ష్మీ దుర్గా మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా సమాజసేవకు, జనసేన అభివృద్ధి కొరకు ఎన్నారైలు చేస్తున్న కార్యక్రమాలు ఎంతో ప్రశంసనీయమని, మన 18వ డివిజన్ నందు ఈ నిత్యావసర వస్తువుల పంపిణీ నిర్వహించినందుకు దాతలు కుంచా నాగరాజు, నగేష్, మారంరెడ్డి రాము, కేశం ఆనందయ్యలకు శుభాకాంక్షలు తెలిపారు. లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు అమ్మి నాయుడు మాట్లాడుతూ రామచంద్ర నాయక్ ఆధ్వర్యంలో నిర్విరామంగా మూడో సంవత్సరం కూడా 30రోజులు 30 ప్రాంతాలు 30 సేవా కార్యక్రమాలు నిర్వహణ అద్భుతంగా ఉందన్నారు. లీగల్ సెల్ తరపున తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని స్పష్టం చేశారు. పార్టీ నాయకులు ఉప్పు వెంకట రత్తయ్య మాట్లాడుతూ కువైట్ లో ఉంటూ మాతృభూమిపై మమకారంతో ఎన్నారై మిత్రుల చేస్తున్న సేవలు శ్లాఘినీయనిమన్నారు. పార్టీ నాయకులు చింతా రేణుకారాజు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలను బలంగా ప్రజలలోకి బలంగా ముందుకు తీసుకు వెళ్తున్న జనసేన ఎన్నారై సేవా సమితి సభ్యులందరికీ తన శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ నాయకులు కొండూరు కిషోర్ మాట్లాడుతూ అంబేద్కర్, పూలే భావాలను జనసేన పార్టీతోనే సాధ్యమని, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఎన్నారైలు మరోసారి రుజువు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెలిదండి కోటేశ్వరరావు, విష్ణుమొలకల ఆంజనేయులు, ఆకుల వీరరాఘవయ్య, నాంచారయ్య, పావులురికోటి, నారిశెట్టి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం



**నెల్లూరు, (జనస్వరం) :** గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో నిరుపేద కుటుంబాలకి చంద్రగిరి నియోజకవర్గం జనసేన నాయకులు కంచన శ్రీకాంత్ రూ. 10,000లు ఆర్థిక సహాయం చేశారు. ఒక నిరుపేద జనసైనికుడు వరదరాజ్ ఇళ్ళు వర్షం వల్ల గోడ పడిపోవడంతో వారికీ 5000 ఆర్థిక సహాయం అందించారు. ఒక నిరుపేద వీరమహిళ సెల్వికి చిరు వ్యాపారం నిమిత్తం వారికీ 5000 ఆర్థిక సహకారం అందించారు. ఈ కార్యక్రమానికి మొత్తం 10,000 రూపాయలు సహాయం, సహకారం అందించిన చంద్రగిరి నియోజకవర్గం జనసేన నాయకులు, జనసేన ఎన్నారై సేవా సమితి కువైట్ ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ శ్రీకంచన శ్రీకాంత్ అందించారు. ఈ సహాయ కార్యక్రమం గంగాధర నెల్లూరు జన సేన పార్టీ ఇంచార్జి పొన్నా యుగంధర్ ఆధ్వర్యంలో జరిగినది. కంచన శ్రీకాంత్‌కి జనసేన ఎన్నారై సేవా సమితికి గంగాధర నెల్లూరు నియోజకవర్గం తరపున కృతజ్ఞతలు తెలియజేసారు.

## జనసేన ఎన్నారై సేవా సమితి కువైట్ సేవలు అభినందనీయం



### ముకరం చాంద్, తాతంశెట్టి నాగేంద్ర

**కడప, (జనస్వరం) :** జనసేన ఎన్నారై సేవా సమితి కువైట్ అధ్యక్షులు రామచంద్ర నాయక్ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ జన్మదిన మాసోత్సవాలలో భాగంగా ఓబులవారిపల్లె మండలం వై.కోట గ్రామంలో నిరుపేద మహిళలకు బియ్యం, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శిలు ముఖరం చాంద్, తాతంశెట్టి నాగేంద్ర, కడప జిల్లా లీగల్ సెల్ ఛైర్మన్ కరుణాకర్ రాజు, పార్టీ నాయకులు మాదాసు నరసింహ విచ్చేశారు. నిరుపేద మహిళలకు ఉచితంగా బియ్యం, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ముఖరం చాంద్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ మీద అభిమానం, పార్టీ బలోపేతానికి విశేష కృషి చేస్తున్న జనసేన ఎన్నారై సేవా సమితి కువైట్ సేవలు అభినందనీయమన్నారు. లాక్ డౌన్ సమయంలో కువైట్ నుండి ప్రత్యేక విమానాల ఏర్పాటు చేసి కువైట్ లో నివసిస్తున్న భారతీయులను స్వస్థలాలకు క్షేమంగా చేర్చడం ఎంతో గొప్ప కార్యకమని, ప్రభుత్వాసుపత్రులకి ఆక్సిజన్ కాన్సంట్రేటర్లు, వివిధ ప్రాంతాలలో మాస్కులు, నిత్యావసర వస్తువులు పంపిణీ స్ఫూర్తిదాయకం అని బాణవతి రామచంద్ర నాయక్, పగడాల అంజన్ కుమార్, దండు చంద్రశేఖర్, కంచన శ్రీకాంత్, మాదాసు నరసింహలను అభినందించారు. రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా సమాజసేవకు, జనసేన అభివృద్ధి కొరకు ఎన్నారైలు చేస్తున్న కార్యక్రమాలు ఎంతో ప్రశంసనీయమన్నారు. ఈ నిత్యావసర వస్తువుల పంపిణీ నిర్వహించినందుకు దాతలు కాంచన శ్రీకాంత్, అల్లం ప్రేమ్ రాయల్, కొమ్మినేని బాల రాయల్, పసుపులేటి రాజేష్, బుర్ర శంకర్, కొండేటి రమేష్, ఆకుల సుమన్, అక్కమ్మ గారి చలపతి, నల్ల శెట్టి పవన్ కుమార్, ఆవుల గణేష్, కొండేటి రమణకి ధన్యవాదాలు తెలిపారు. లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు కరుణాకర్ రాజు మాట్లాడుతూ రామచంద్ర నాయక్ ఆధ్వర్యంలో నిర్విరామంగా మూడవ సంవత్సరం కూడా 30రోజులు 30ప్రాంతాలు 30 సేవా కార్యక్రమాలు నిర్వహణ అద్భుతంగా ఉందన్నారు. లీగల్ సెల్ తరపున తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని స్పష్టం చేశారు. పార్టీ నాయకులు మాదాసు నరసింహ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలను బలంగా ప్రజలలోకి బలంగా ముందుకు తీసుకు వెళ్తున్న జనసేన ఎన్నారై సేవా సమితి సభ్యులందరికీ తన శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ నాయకులు చవ్వాకుల రెడ్డి మనీ మాట్లాడుతూ అంబేద్కర్, పూలే భావాలను జనసేన పార్టీతోనే సాధ్యమని, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఎన్నారైలు మరోసారి రుజువు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమం కోడూరు జనసేన నాయకులు, రాయల్ వై కోట టీం జనసేన నాయకులు చవ్వకుల రెడ్డిమణి, కొండేటి మనోజ్, నల్లంసెట్టి కిషోర్, చాంగల్రాయుడు ఆచారి, ఎర్ర రెడ్డయ్య, పాఠం రవి, నల్లంసెట్టి నరసింహ, కొండేటి సురేష్, అంకిపల్లి

# జనసేవతోనే జనసేన విజయం



**విజయనగరం, (జనస్వరం) :** జనసేవతోనే జనసేన విజయం సాధించి తీరుతామని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, విజయనగరం జనసేన పార్టీ నియోజకవర్గం ఇంఛార్జ్ పాలవలస యశస్వి అన్నారు. స్థానిక అయ్యన్నపేట, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విజయనగరం జిల్లా చిరంజీవి యువత, జనసేన పార్టీ సంయుక్త ఆధ్వర్యంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా జనసేన పార్టీ నాయకులు, జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు త్యాడ రామకృష్ణారావు(బాలు) ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి మాట్లాడుతూ జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఒక ఆశయంతో, పార్టీ సిద్ధాంతాలతో, నవతర రాజకీయానికి శ్రీకారం చుట్టారని, అందుకే పవన్ కళ్యాణ్ జనసేన పార్టీలో సేవాదల్ విభాగాన్ని పెట్టి తన అభిమానులకు సేవాదల్ ద్వారా రాజకీయ ఒరవడిని తీర్చిదిద్దారన్నారు. అధినేత పుట్టినరోజు సందర్భంగా ప్రజల్లో మమేకమైన, సేవాకార్యక్రమాలతో ప్రజల్లోకి వెల్తూ అధినేత ఆశయాలతో ముందుకెల్తామని, ప్రజలపక్షాన ఎల్లప్పుడూ నిలుస్తూ జనసేవతోనే జనసేన పార్టీ విజయం సాధించి తీరుతుందన్నారు. మరొక అతిథిగా విచ్చేసిన జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఆదాడ మోహనరావు మాట్లాడుతూ జనసేన పార్టీ

## జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి

విలువైన, గౌరవప్రదమైన రాజకీయాల కోసం, పాతికేళ్ల యువత భవిష్యత్ కోసం జనసేన పార్టీ పుట్టిందని, అధినేత మార్గంలో నడుస్తూ ఇటువంటి ప్రజలకు ఉపయోగపడే ప్రయోజనకరమైన వైద్య శిబిరాన్ని పెట్టడం చాలా అభినందనీయమన్నారు. పుష్పగిరి కంటి ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించిన ఈ నేత్రవైద్య శిబిరంలో సుమారు రెండు వందలమంది ప్రజలు తనిఖీలు చేయించుకున్నారని, అందులో పదహారు మందికి ఆపరేషన్లు ఉచితంగా నిర్వహిస్తామని పుష్పగిరి కంటి ఆసుపత్రి పి.ఆర్.ఓ. సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన ఝాన్సీ వీరమహిళలు, రాష్ట్ర చేనేత కార్మిక విభాగ కార్యదర్శి కాటం అశ్వని, తుమ్మి లక్ష్మీ రాజ్, జిల్లా చిరంజీవి యువత, జనసేన పార్టీ నాయకులు లోపింటి కళ్యాణ్, చెల్లూరి ముత్యాల నాయుడు, కారి రాజేష్ బాబు, రఘు, రాముల కిరణ్, రవిరాజ్ చౌదరి, లోక్నాథ్, అలబొయిన శివగణేష్ కృష్ణ, అమ్మినాయుడు, కిలారి ప్రసాద్, బాబురావు, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## పెన్నానదిపై నిర్మించిన వంతెనకు
# అప్రోచ్ రోడ్డు నిర్మించాలి
### ఆత్మకూరు జనసేన నాయకులు డిమాండ్



**ఆత్మకూరు, (జనస్వరం) :** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వారోత్సవాల్లో భాగంగా ఆత్మకూరు నియోజకవర్గ జనసేన నాయకులు మూడోరోజు చేపడుతున్న కార్యక్రమంలో వందల కోట్ల ప్రజాధనాన్ని వెచ్చించి పెన్నానదిపై నిర్మించిన వంతెనకు అప్రోచ్ రోడ్డు వెంటనే నిర్మించి వంతెనను ప్రజా రవాణాకు వీలుగా పూర్తి స్థాయి వినియోగంలోకి తీసుకు రావాలని ఆత్మకూరు నియోజకవర్గ ఇంఛార్జ్ నలిశెట్టి శ్రీధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ఆత్మకూరు మండల కేంద్రంలోని రెవిన్యూ కార్యాలయాలను, ఇండోర్ స్టేడియంను త్వరితగతిన పూర్తి చేయాలని, నిర్మాణం పూర్తి చేసుకుని పంపిణీకి సిద్ధంగా ఉన్న ప్రభుత్వ గృహ సముదాయాలను వెంటనే లబ్ధిదారులకు అప్పగించాలని, పట్టణంలో దెబ్బతిన్న బైపాస్ రోడ్ ను వెంటనే మరమ్మతులు చేయాలని జనసేన పార్టీ తరఫున ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి పూసల నాగమల్లేశ్వరరావు, స్థానిక జనసైనికులతో కలిసి నలిశెట్టి శ్రీధర్ పాల్గొన్నారు.

# "సమస్య మీది - సమరం మాది"



**తెలంగాణ, (జనస్వరం) :** సమస్య మీది – సమరం మాది కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర నాయకులు యొక్క సూచన మేరకు నాగేంద్ర ఆధ్వర్యంలో హైదరాబాద్ ప్రాంతంలోని రోడ్ల యొక్క దుస్థితిని పరిశీలించారు. వర్షాల వల్ల హైదరాబాద్ ప్రాంతంలోని రోడ్లు తీవ్రంగా పాడైపోయిందని ప్రజలు, వాహనాలు రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని జనసేన పార్టీ తరపున కోరడం జరిగింది. గతంలోనూ అధికారులకు పలుమార్లు విన్నవించినా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ఇప్పుడైనా సమస్యను పరిశీలించి రోడ్లు వేయాలని లేనిచో జనసేన పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సూర్య, రామకృష్ణ, గోవర్ధన్, రాము, తేజ తదితర జనసైనికులు పాల్గొనడం జరిగింది.

## ఆముదాలవలసలో రక్తదాన శిబిరం ఏర్పాటు



**ఆమదాలవలస, (జనస్వరం) :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో భాగంగా ఆమదాలవలస నియోజకవర్గంలో ఆమదాలవలస టౌన్ యువసేన ఆధ్వర్యంలో స్థానిక రైల్వే స్టేషన్ ఆవరణలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం జరిగింది. అందులో భాగంగా ఆమదాలవలస నియోజకవర్గంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. యువత, మహిళలు కలిసి ఉత్సాహంగా రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన జనసేన నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 50 కుటుంబాలకు
# నిత్యావసర సరుకులు పంపిణీ



**నెల్లూరు, (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా జనసేన పార్టీ కువైట్ నిర్వహిస్తున్న 30 రోజులు 30 సేవ కార్యక్రమాల్లో భాగంగా ఈర్నాల వెంకటేశ్వర్లు సహకారంతో, నెల్లూరు జిల్లా జనసేనపార్టీ వీరమహిళలు కోలా విజయలక్ష్మి, జిల్లా కార్యదర్శి పసుపులేటి సుకన్య ఆధ్వర్యంలో కరోనా వల్ల ఇబ్బందులు పడుతున్న 50 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలో భాగంగా కేక్ కట్ చేసి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కత్తి తిరుమల, షానవాజ్, చిన్నా జనసేన, జనసైనికులు తదితురులు పాల్గొన్నారు.

# మెట్ట ప్రాంత రైతాంగానికి సాగు నీరు అందించాలి
### జనసేన పార్టీ డిమాండ్



**ఆత్మకూరు, (జనస్వరం) :** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వారోత్సవాల సందర్భంగా వారం రోజుల పాటు రోజుకు ఒక ప్రజా సమస్యలపై ఆత్మకూరు జనసేన పార్టీ ఆధ్వర్యంలో చేస్తున్న కార్యక్రమంలో భాగంగా, నాలుగో రోజు నిర్మాణంలో ఉన్న సంగం బ్యారేజీ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జ్ నలిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి విచ్చేసిన జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వివేక్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నట్లు తెలిపారు. ఈ బ్యారేజ్ వివరాలలోకి వస్తే, నెల్లూరు జిల్లాలో పెరిగిన తాగు సాగు నీటి అవసరాల దృష్ట్యా నైతేనేమి, ప్రతి సంవత్సరం వృధాగా పోతున్న సుమారు 40 టీఎంసీల నీటిని వడిసి పట్టె కార్యక్రమంలో భాగంగా నైతేనేమి, ఈ బ్యారేజీ నిర్మాణానికి పుష్కర కాలం క్రితం శంకుస్థాపన చేయడం జరిగింది. 1885 సంవత్సరంలో అప్పటి బ్రిటిష్ పాలనలో, సాంకేతిక యాంత్రిక పరిజ్ఞానము సరిగా లేని రోజుల్లోనే కేవలం నాలుగు సంవత్సరాల కాలంలోనే ఈ ఆనకట్టను పూర్తి చేయడం జరిగింది. శాస్త్ర, సాంకేతిక యాంత్రిక పరిజ్ఞానం పుష్కలంగా ఉన్న నేటి రోజుల్లో పుష్కర కాలం క్రితం శంకుస్థాపన చేయబడిన ఈ బ్యారేజీ నేటికీ నత్తనడకన సాగుతుండటం ఎంతో విచారకరమన్నారు. ఇప్పటికైనా ఈ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని జనసేన పార్టీ డిమాండ్ చేస్తుంది. 1885 సంవత్సరం నుండి నేటి వరకు ఈ ఆనకట్ట ద్వారా కేవలం నెల్లూరు జిల్లా తూర్పు ప్రాంతానికి సాగు, తాగునీటిని సరఫరా చేస్తూ వచ్చారు. ఇప్పుడు బ్యారేజ్ నిర్మాణం ద్వారా నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుంది. ఈ బ్యారేజీ ఆత్మకూరు నియోజకవర్గంలో ఉంది. కావున ఆత్మకూరు నియోజకవర్గ మెట్ట ప్రాంత రైతాంగానికి ఈ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించాలని జనసేన పార్టీ ఈ సందర్భంగా డిమాండ్ చేస్తుంది. లేనిపక్షంలో దశాబ్దాలుగా దగాపడ్డ మెట్ట ప్రాంత రైతాంగ గొంతుపై జనసేన పార్టీ పోరాడుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసైనికులతో కలసి ఇంఛార్జ్ నలిశెట్టి శ్రీధర్, జిల్లా సంయుక్త కార్యదర్శి పూసల నాగమల్లేశ్వరరావు, జనసైనికులు తదితురులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా
# దర్గాలో పూజలు




**గుంతకల్లు, (జనస్వరం) :** అనంతపూరం జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి అరికేరి జీవన్ కుమార్ ఆదేశాల మేరకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు (సెప్టెంబర్ 2) సందర్భంగా దర్గాలో పూజలు జరిపించారు. తదనతరం వారు మాట్లాడుతూ జన సేన అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో కులాలకు, మతాలకు అతీతం గా జనసేన పార్టీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే పవన్ కళ్యాణ్ అనేక పుట్టినరోజులు జరుపుకోవాలని, నియోజకవర్గంలో ఉన్నటువంటి సమస్యలపై జనసేన పార్టీ తరుపున పోరాటాలు చేసి పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లి, పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రిని చేసుకో వడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు ఫిరోజ్, సోహైల్, నాసిర్, సురేష్, విజయ్, గిరి, రవి, తదితరులు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేటలో మెగా రక్తదాన శిబిరం




**జగ్గయ్యపేట, (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలలో భాగంగా కృష్ణా జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి ఈమని కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో జనసైనికులు, మెగా అభిమానుల నడుమ స్థానిక కోదాడ రోడ్ లో గల వెంకట సన్నీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ నందు మెగా రక్తదాన శిబిరం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర చిరంజీవి యువత ఆర్గనైజింగ్ సెక్రెటరీ షేక్ మోసిన్ అహ్మద్ పాల్గొని ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజా నాయకుని పుట్టినరోజు సందర్భంగా చేస్తున్న మంచి సేవ కార్యక్రమానికి నన్ను ఆహ్వానించినందుకు చాలా సంతోషమని తెలియ చేసారు. ఈమని కిషోర్ కుమార్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ అభిమానులుగా ఆయన సైనికులుగా ఆయన చూపించిన బాటలో మేము కూడా ఆయన వెనకాల నడుస్తూ ఆయన సేవ స్ఫూర్తితో ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామని తెలిపారు. కరోన క్లిష్ట సమయంలో కూడా కేవలం ఒక్క పిలుపుతో అధ్యక్షుల వారి మీద అభిమానంతో సుమారుగా 70 మంది రక్తదాతలు ముందుకు వచ్చి రక్తదానం చేసారని, ముందు రోజుల్లో మరిన్ని సేవ కార్యక్రమాలు ఉంటాయని ఆయన తెలిపారు. ఈ శిబిరం నిర్వహించుకోటానికి సహకరించిన వెంకట సన్నీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు శైలజ, ప్రియాంక, నాయకులు ప్రసాద్, ప్రవీణ్, భాస్కర్, రాజు, నరసింహ, నాగయ్య, బ్రహ్మయ్య, నాగ, అజయ్, సాయి, బాజి, జనసైనికులు, పవన్ కళ్యాణ్ గారి అభిమానులు, మెగా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ



**హైదరాబాద్, (జనస్వరం) :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల సందర్భంగా మియాపూర్ (హైదరాబాద్) నడిగడ్డ తాండాలో అమీర్ ఖాన్ రథ సారధ్యంలో టీమ్ సైనిక జేవిఎస్‌పి ఇండో- ఎన్‌ఆర్ఐ (హైదరాబాద్ వింగ్), అజయ్ బాబు యువసేన (మాతృసంస్థ) ఆధ్వర్యంలో 200మందికి పైగా బియ్యం, నిత్యావసర సరుకులు, కూరగాయలు పంపిణీ చేశారు.వారు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తి తో ప్రజలకు నిత్యావసర సరుకులు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఓయూ జేవిసి జనసేన పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు సంపత్ నాయక్, జనసేన వీర మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు రత్నా పిళ్ళ, మారిశెట్టి సతీష్ బాబు, జనసేన వీర మహిళా విభాగం నందినీ చౌదరి, సుదర్శన్, మంత్రాల పవన్, సత్తి సైదులు, షన్ను కుమార్, బాలూ నాయక్ తదితురులు పాల్గొన్నారు.

# పన్నులపై ఉన్న శ్రద్ధ రహదారుల భద్రతపై లేదు

### జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షుడు పోతిన వెంకట మహేష్



**విజయవాడ, (జనస్వరం) :** వైసీపి ప్రభుత్వానికి, పాలకులకు, అధికారులకు ప్రజల నుండి పన్నులు వసూళ్ళు చేయడంపై ఉన్న శ్రద్ధ ప్రధాన రహదారుల అభివృద్ధిపై లేదని, రహదారులు గుంతలమయంగా మారి ప్రయాణీకులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షుడు, పశ్చిమ నియోజకవర్గ జనసేన ఇంఛార్జ్ పోతిన వెంకటమహేష్ ఎద్దేవా చేశారు. పోతిన మహేష్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బంగారయ్య కొట్టు సెంటర్ నుండి చిట్టినగర్ వరకు, చిట్టినగర్ నుండి నెహ్రూ బొమ్మ సెంటరు వరకు రోడ్లపై ఉన్న గుంతలను, రహదారుల అధ్వాన స్థితిని, డ్రెయిన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పోతిన మహేష్ మాట్లాడుతూ, వాహనదారులు, పాదచారులు, అనేక ఇబ్బందులు పడుతున్నామని, రోడ్డు పరిస్థితి దాలా దారుణంగా ఉన్న పరిస్థితుల్లో ఈ ప్రధాన రహదారిలో ప్రయాణం చేస్తున్నామని గగ్గోలు పెడుతున్నారన్నారు. గోతులు పడ్డ రోడ్లపై తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ప్రమాదాల బారిన పడుతున్నామని కాలువలో మురుగు నీరు కూడా సరిగా పారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారన్నారు. ప్రజల వద్ద నుండి పన్నులు వసూలు చేయడంపై ఉన్న శ్రద్ధ అధికారులకు, మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్‌కు ప్రధాన రహదారి బాగు చేయడంపై లేదని, మంత్రి ఇంటి ముందు రోడ్డు బాగుంటే నియోజకవర్గం మొత్తం రోడు బాగా ఉన్నట్లేనని మంత్రి భావిస్తున్నారని, కొద్దిపాటి వర్షానికి చిట్టినగర్ ప్రాంతం మొత్తం జలమయం అవుతుందన్నారు. ప్రతీ రోజూ ఈ ప్రాంతం మీదుగానే మంత్రి వెల్లంపల్లి, పార్టీ మేయర్‌లు ప్రయాణం చేస్తుంటారని, అయినా, రోడ్లకు కనీస మరమ్మతులు చేయాలనే శ్రద్ధ కూడా లేదని మండిపడ్డారు. నియోజకవర్గ అభివృద్ధిని పూర్తిగా విస్మరించి అవినీతి సంపాదనపై మంత్రి దృష్టి సారించారని ప్రజా సమస్యలును గాలికి వదిలేశారని విమర్శించారు. ఈ నేపథ్యంలో వీఎంసి కమిషనర్, విజయవాడ కలెక్టర్ లు తక్షణమే నెహ్రూ బొమ్మ సెంటర్ వద్ద నుండి చిట్టినగర్ వరకు నూతన రోడ్డు నిర్మాణం చేపట్టాలని, మోతీ మసీదు వద్ద శాశ్వత పరిష్కారంగా ముంపు నివారణకు చర్యలు తీసుకోవాలని, అసంపూర్ణంగా వదిలేసిన సైడ్ కాల్వల నిర్మాణం తక్షణమే పూర్తిచేయాలని, లేని పక్షంలో ఈ సమస్య పరిష్కారం కోసం జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గంలోని అధికారపార్టీకి, అధికారులకు కళ్ళు తెరిపించే లాగా ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోరికని నాగమల్లేశ్వరరావు, వేవిన్ నాగరాజు, కొరగంజ. రమణ, బత్తుల వెంకటేష్, రఘు, కుర్మారావు, అదిత్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేనలోకి అంభేరుపురం వైసీపీ నాయకులు

**అంభేరుపురం, (జనస్వరం) :** చోడవరం నియోజకవర్గం అంభేరుపురం గ్రామానికి చెందిన శరగడం రామకృష్ణ 15 సంవత్సరాల నుండి క్రియాశీలక రాజకీయాల్లో ఉంటూ వైసీపీలో అత్యంత క్రియాశీలకంగా ఉంటూ వచ్చారు. గత పంచాయితీ ఎన్నికల్లో పోటీ చేసి స్వల్ప వోట్ల తేడాతో ఓటమి చెందారు. అయినప్పటికీ ఎటువంటి నిరాస చెందక ప్రజాసేవలో పూర్తిగా ఉంటూ మండల చోడవరం మండల వైసీపీ ఉపాధ్యక్షులుగా ఉంటూ వచ్చారు. ప్రజలకు సేవ చేయాలనే తన ఆశలకు వైసీపీలో తీవ్ర ప్రతిభంధకాలు ఎదురుకావడంతో, స్థానిక రాజకీయ పరిస్థితుల్లో ఇమడలేక, విలువలతో కూడిన రాజకీయాల కోసం జనసేన పార్టీపై నమ్మకంతో, పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌పై గల అమితమైన అభిమానంతో, చోడవరం నియోజకవర్గ ఇంఛార్జ్ పీవీఎస్ఎన్ రాజు ఆధ్వర్యంలో, ఉత్తరాంధ్ర జనసేన పార్టీ కన్వీనర్, పార్టీ సీనియర్ నాయకులు, యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త సుందరపు విజయకుమార్ సమక్షంలో జనసేనపార్టీలోకి చేరడం జరిగింది. శరగడం రామకృష్ణ చేరికతో పార్టీకి మరింత బలం చేకూరింది. పార్టీ నుండి వీరికి అన్నిరకములుగా అండదండలు ఉంటాయని తెలియ చేస్తూ వీరికి జనసేన పార్టీ



చోడవరం నియోజకవర్గం తరపున శుభాకాంక్షలు తెలియచేస్తున్నామన్నారు. వీరితో పాటు సిమ్మిటి గణేష్, కాపారపు మధు, వేగి శివ, పైలా సురేష్ (బుల్లి), కంటం పైడిరాజు, బంగారి చంద్రరావు, కనిశెట్టి సాయి పార్టీలోకి చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో చోడవరం మండల పార్టీ అధ్యక్షులు సిరిపురపు రమేష్, చోడవరం టౌన్ పార్టీ ప్రెసిడెంట్ గూనూరు మూలు నాయుడు, పార్టీ నాయకులు కర్రి రమేష్, పీల మహేష్, ఆడారి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతు నొక్కాలని చూస్తున్నారా..?

### పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు



**భీమవరం, (జనస్వరం) :** భీమవరం నగర అభివృద్ధి చేయాలని జనసేన పార్టీ జిల్లా ప్రెసిడెంట్ కొటికలపూడి గోవింద రావు మాట్లాడుతూ మేము ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ బోర్డుకి స్పందించిన సమయం ఎంతో సేపు పట్టలేదు. ఇదే శ్రద్ధ కాస్తంత ప్రజలు పడుతున్న ఇబ్బందులపై దృష్టి సారించి వుంటే బాగుండేదన్నారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిగ్గ తీసే హక్కు ప్రజాస్వామ్యంలో ఉంది. అటువంటి పరిస్థితిలో ప్రజల తరపున పోరాడే నాయకుల నోరు నొక్కడం, నాయకుల ఇంటివద్ద పోలీసులు పహారా కాయడం, అక్కడున్న ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేయడం సరైన పద్ధతి కాదని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు కొటికల పూడి గోవింద రావు తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం ఇకనైనా కళ్ళు తెరిచి ప్రజల సమస్యలపై దృష్టి పెట్టి సమస్య పరిష్కారానికి ఆ వైపుగా దృష్టిసారించాలని వైసీపీ నాయకులను కోరుతున్నామన్నారు. లేని పక్షాన మీ వైఖరి మార్చుకోకపోతే జనసేన తరపున పోరాటాన్ని ఉధృతం చేస్తామని తెలియజేస్తున్నామన్నారు. కేవలం ఒక ఫ్లెక్సీకు భయపడి జనసేన పార్టీ నాయకులకు 41 నోటీస్ ఇవ్వడం ఎంతవరకు సమంజ సమని మేము ప్రశ్నించారు. పోలీసులు ఉన్నది ప్రజల తరపున రక్షణ కాయడానికి అంతేగాని నాయకులకు చెప్పు చేతుల్లో ఉండడానికి కాదు ఇక నుంచి అయినా పోలీసులు వైఖరిని మార్చుకోవాలని కోరుతున్నామన్నారు.

## జనసేనుడి 50వ జన్మదిన వేడుకలు



**గోరంట్ల, (జనస్వరం) :** గోరంట్ల మండలంలో స్థానిక శ్రీ వినాయక మందిరంలో జనసేన అధినేత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదినం పురస్కరించుకొని జనసేన నాయకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బాలికల హాస్టల్‌లో కేక్ కటింగ్ చేసి వేడుకలు నిర్వహించి పలువురికి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో మచ్చలేని నాయకుడు ఎవరైనా ఉన్నారంటే మా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అని చెపుతామన్నారు. అలాగే రాబోయే రోజుల్లో జనసేన నాయకులు అందరూ మరింతగా కష్టపడి పార్టీని బలోపేతం చేస్తామని, ఏ రాష్ట్రంలో లేని రోడ్లు మన రాష్ట్రంలో రోడ్లు ఎక్కడ చూసినా చాలా దారుణంగా ఉన్నాయి. రానున్న రోజుల్లో రోడ్లు బాగా చేయకపోతే అక్టోబర్ 2వ తేదీన మా నాయకుడు పవన్ కళ్యాణ్, జనసేన నాయకులు అందరం కలిసి శ్రమదానం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి సురేష్, సంతోష్, మల్లికార్జున వీర మహిళ కావేరి, మధు, చిన్న, బాబ జాన్, బాబర్, మహేష్, అమర్, రవి కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నడికుడి శ్రీకాళహస్తి రైల్వే మార్గాన్ని సందర్శించిన ఆత్మకూరు నియోజకవర్గ జనసేన నాయకులు



**ఆత్మకూరు, (జనస్వరం) :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వారోత్సవాల్లో భాగంగా ఆత్మకూరు జనసేన పార్టీ ప్రజా సమస్యలపై చేస్తున్న పోరాటంలో భాగంగా ఐదో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గ ఇంఛార్జ్ నలిశెట్టి శ్రీధర్ జనసైనికులతో కలసి ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని నిర్మాణంలో ఉన్న నడికుడి శ్రీకాళహస్తి రైల్వే మార్గాన్ని సందర్శించడం జరిగింది. స్వతంత్రం వచ్చినప్పటి నుండి నేటి వరకు దశాబ్దాలుగా నెల్లూరు జిల్లాలో మెట్ట ప్రాంతమైన ఆత్మకూరు నియోజకవర్గం అన్నిరకాల దగాకి, దోపిడీకి వివక్షకు, నిర్లక్ష్యానికి గురైందని ఈ సందర్భంగా తెలియజేశారు. పారిశ్రామిక రంగంలో గాని మౌలిక వసతుల కల్పన రంగంలో కానీ, సాగునీటి విషయంలో గాని దశాబ్దాలుగా ఆత్మకూరు నియోజకవర్గానికి తీవ్రమైన అన్యాయం జరుగుతూనే ఉంది. ఈ ప్రాంతవాసుల ఐదు దశాబ్దాల కల నడికుడి శ్రీకాళహస్తి రైల్వే మార్గం. దశాబ్దాల పోరాట ఫలితంగా 2012 సంవత్సరంలో ఈ ప్రాజెక్టుకు సాంకేతిక అనుమతులు లభించాయి. కానీ 2018 వరకు నిధులు మంజూరు జరగలేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఒప్పందంలో భాగంగా ఈ ప్రాజెక్టుకు అవసరమైన భూమిని మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే సేకరించి రైల్వేశాఖకు అప్పగించ వలసి ఉంది. ఈ రైల్వే నిర్మాణానికి అవసరమైన ఖర్చులో సగం ఖర్చును రాష్ట్ర ప్రభుత్వమే భరించాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం తన వంతు నిధులను మంజూరు చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నుండి ఈ జిల్లాలో ఒక ఎకరం భూసేకరణ గాని, రాష్ట్ర ప్రభుత్వం తాలూకు నిధులను కానీ మంజూరు చేయని కారణంగా 2020 సంవత్సరం లోనే పూర్తి కావాల్సిన ఈ ప్రాజెక్టు ఇప్పటివరకు నత్తనడకన సాగుతూ నే ఉంది. ఇప్పటికైనా పాలకులు ఈ ప్రాంత అభివృద్ధి పట్ల తమ వివక్షను విడనాడి నెల్లూరు జిల్లాలో రైల్వే నిర్మాణానికి అవసరమైన భూమిని సేకరించి రైల్వేశాఖ అప్పజెప్పాలని, రాష్ట్ర ప్రభుత్వం తన వంతు నిధులను విడుదల చేయాలని జనసేన పార్టీ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోంది. లేనిపక్షంలో దశాబ్దాలుగా దగాపడ్డ, వివక్ష కారణంగా వెనుకకు నెట్టి వేయబడ్డ, ఈ ప్రాంత ప్రజల పక్షాన జనసేన పార్టీ తన పోరాటాన్ని కొనసాగిస్తుందని ప్రభుత్వానికి తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గ ఇంఛార్జ్ నలిశెట్టి శ్రీధర్ తోపాటు జనసైనికులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**నల్లజర్ల, (జనస్వరం) :** పశ్చిమగోదావరి జిల్లా నల్లజర్ల మండలం తెలికిచర్ల గ్రామానికి చెందిన వ్యక్తి కరోనాతో మృతి చెందడం వల్ల ఆ కుటుంబము ఇంటి పెద్దని కోల్పోవడం జరిగింది. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా వారి కుటుంబానికి, వారి పిల్లల విద్య కోసం జనసేన పార్టీ తరపున 25,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. జనసేన నాయకులు మాట్లాడుతూ ప్రజలకు ఏ కష్టం వచ్చినా, అక్కడ జనసేన పార్టీ ఉంటుందని, ప్రజలకు సహాయము చేసే గుణం, మా అధినాయకుడుని చూసి నేర్చుకున్నామనీ, మా అధినేత అడుగుజాడల్లో నడుస్తూ నిరంతరం ప్రజా సేవలో ఉంటామని, ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమములో మండల జనసేన నాయకులు, తెలికిచర్ల గ్రామ జనసైనికులు తదితురులు పాల్గొన్నారు.

### గుంతకల్లు నియోజకవర్గంలో
## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**గుంతకల్లు, (జనస్వరం) :** జనసేన అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవం సందర్భంగా గుంతకల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కొట్రికే మధుసూదన్ గుప్తా చేతుల మీదుగా మస్తానయ్య తాత దర్గాలో పూజలు, 300 మందికి భారీ అన్నదాన కార్యక్రమం అనంతపురం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి వాసగిరి మణికంఠ, నిస్వార్ధ జనసైనికుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మధుసూదన్ గుప్తా మాట్లాడుతూ జనహితం కోసం జనసేన పార్టీని స్థాపించిన పవన్ కళ్యాణ్‌ని రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రిగా చేసుకుని సామాన్య ప్రజలకు ఉజ్వల భవిష్యత్తును కలిగించేందుకు నాంది పలకాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మన్సూర్, వలి, రెహమాన్, బండి శేఖర్, పవర్ శేఖర్, సుబ్బయ్య, జనసైనికులు పురుషోత్తం, పాండు కుమార్, ఎస్. కృష్ణ, విజయ్ కుమార్, హేంద్రి పాల్, ఎస్.రాము, శ్రీనివాసులు, చికెన్ మధు, మహేష్, ఆటో రామకృష్ణ, మంజు, రమేష్ రాజ్, పామయ్య, మంజు (ప్లంబింగ్), ఐ ఓ సి శేఖర్, మధు, బెంగళూరు సూరి, అల్లు రవి, మహేష్, గణ, కాంత, అల్లు మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవ చేయాటమే నా తపన
### జనసేన అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి



**అనంతపురం, (జనస్వరం) :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం, పవన్ కళ్యాణ్ ఇచ్చిన స్ఫూర్తితో నా వంతుగా సమాజానికి సేవ చేయాలని తలచి, అనంతపురం పట్టణంలో, బుడ్డప్ప నగర్ లోని రాజేంద్రప్రసాద్ మున్సిపల్ హైస్కూల్ పరిసర ప్రాంతం అంతా ప్రభుత్వ నిరాదరణకు గురై పిచ్చిమొక్కలు, కంపచెట్లుతో పాములు తిరుగుతున్న తరుణంలో పిల్లలు ఆవరణలోకి పోవడానికి భయభ్రాంతులకు గురవుతు చాలా ఇబ్బంది పడుతున్నారని, నా దృష్టికి రాగానే నా సొంత నిధులతో స్వయంగా శ్రమదానం చేసి స్కూల్ ఆవరణమంతా శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాకు సహాయ సహకారాలు అందించిన జనసేన నాయకులు మెరుగు శ్రీనివాస్‌కి, హుస్సేన్‌కి, పవన్‌కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఈ విషయం తెలియగానే రాష్ట్ర చిరంజీవి యువత అధ్యక్షుడు జనసేన రాష్ట్ర కార్యక్రమాల నిర్వాహక కార్యదర్శి భవాని రవి కుమార్, మిత్ర బృందం ఈ కార్యక్రమంలో పాలు పంచుకున్నారు. మా ఈ సేవలను గుర్తించి స్కూల్ హెడ్మాస్టర్, టీచర్స్ బృందం అభినందనలు చేస్తూ ప్రశంసా పత్రం ఇచ్చి కృతజ్ఞతలు తెలియజేశారు.

## రక్తదాన శిబిరం ఏర్పాటు



**ఆదోని, (జనస్వరం) :** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా కర్నూలు జిల్లా ఆదోని పట్టణంలో గర్భిణీ స్త్రీలకు, తలసేమియా పిల్లలకు ఆదోని రాష్ట్ర రామ్ చరణ్ యువశక్తి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. అదే విధంగా రాజకీయ పార్టీలకు అతీతంగా మెగా అభిమానులు, పవన్ కళ్యాణ్ అభిమానులు సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అదే విధంగా రామ్ చరణ్ యువశక్తి నాగేష్ మాట్లాడుతూ ముఖ్యంగా తలసేమియాతో భాదపడుతున్న పిల్లల కోసం స్వచ్ఛంధంగా 20 మంది రక్త దానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు హాజీ, వారి బృందం మెగా అభిమానులు, పవన్ కళ్యాణ్ అభిమానులు మహేష్, కళ్యాణ్, చిన్న గోపాల్, వీరేశ్, హరి తదితరులు పాల్గొన్నారు.

## రైల్వేకోడూరు నియోజకవర్గం జనసేన పార్టీ కార్యకర్తల క్రియాశీలక సమావేశం




**రైల్వేకోడూరు, (జనస్వరం) :** రైల్వే కోడూరు నియోజకవర్గంలోని జనసేన పార్టీ కార్యకర్తల క్రియాశీలక సమావేశం జనసేన పార్టీ నేత గంధంశెట్టి దినకర్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు ఆడిటర్ గంధంశెట్టి దినకర్ బాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వం పైన ప్రజలు అవిశ్వాసం గణనీయంగా పెరుగుతుందన్నారు. కారణం చాలా విషయాలలో ప్రభుత్వం ప్రజలకు స్పష్టమైన భరోసా ఇవ్వకపోవడమేనని అన్నారు. రాజధాని విషయం, రాష్ట్ర అప్పుల అంశాలు, పారిశ్రామిక అభివృద్ధి లేకపోవడం, నిత్యావసరాల ధరల కట్టడి చేయకపోవడం, అధికంగా పెరిగిన ఇసుక ధరలు, మద్యం ధరలు, పెట్రోలు ఉత్పత్తుల ధరలు అంతేకాకుండా గృహ నిర్మాణం, మహిళలపై, దళితులపై తీవ్రమైన దాడులతో పాటు రాష్ట్రం మొత్తం మీద అస్తవ్యస్తంగా గుంతలతో మరియు గోతులతో తయారైన రోడ్ల పరిస్థితులు దీనికి కారణాలుగా వివరించారు. రాష్ట్రానికి చెందిన పార్లమెంటు సభ్యులు కూడా ప్రజల ఆకాంక్షను పార్లమెంటులో వినిపించడం చేయడం లేదు అన్నారు. వేల కోట్ల అప్పులు తెస్తున్నా, సంక్షేమం సరైన దిశలో లేదన్నారు. కాపుల్లో తీవ్ర వ్యతిరేకత పెరిగిందని, బీసీ వర్గాలు ప్రభుత్వానికి దూరమయ్యాయన్నారు. ఉద్యోగులు, పెన్షన్ దారులలో ఒకటో తేదీ టేన్షన్లు తీవ్ర అసంతృప్తికి గురి చేస్తున్నాయని, వ్యవసాయ కూలీలు, భవన నిర్మాణ కార్మికులు తీవ్ర ఇబ్బందులలో ఉన్నారని తెలిపారు. పారిశ్రామిక అభివృద్ధి, రోడ్లు, గృహనిర్మాణం పాతాళానికి చేరాయని, ప్రభుత్వం మిగిలిన రెండున్నర సంవత్సర కాలంలోనైనా ప్రణాళికాబద్ధంగా ప్రజలకు ఉపయోగపడే పనులు చేయగలిగితే ప్రజలలో అసంతృప్తి, అవిశ్వాసం తగ్గుతుందనే విషయం తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబరు నెల 2వ తేదీన జరగబోయే జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు పైన సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో మెక్కంటి హరి, మాదం సుబ్రహ్మణ్యం, మందపాటి మహేష్, పెయ్యల మారయ్య, మోదేపల్లి రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

### వీర మహిళ దాక్షాయని ఆధ్వర్యంలో
## జనసేనాని వేడుకలు



**హైదరాబాద్, (జనస్వరం) :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా అల్విన్ కాలనీ 124వ డిజన్ సెర్లింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లిలో జననేత సౌమ్యుడు, నీతినిజాయితీ గల ఆరడుగుల నిలువటాద్దాం జనం గుండెల్లో దేవుడు జననేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలో భాగంగా శివాలయంలో అభిషేకం, పూజలు నిర్వహించడం జరిగింది. అలాగే పేదవారికి పండ్లు పంపిణి, అన్నదానం చేయటం జరిగింది. ఆ తరువాత కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్, వీరామహిళ స్టేట్ సెక్రటరీ దాక్షాయని, అశ్విని, శాంతి, మునిషా, సత్య, చంటి, ముంతాజ్, మండలి దయాకర్ గారు కోలా శంకర్, సురేష్, క్రాంతి కుమార్, రవి, జగన్, అశోక్ జనసైనికులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**విజయవాడ, (జనస్వరం) :** స్థానిక 52వ డివిజన్ లో నల్లబెల్లి కనకరావు ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నగర అధ్యక్షుడు పోతిన మహేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పోతిన మహేష్ మాట్లాడుతూ జనసేన పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేసి పవన్ కళ్యాణ్ ని అత్యున్నత స్థానంలో నిలబెట్టాలని కోరారు. అనంతరం 1000 మంది నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంపల్లి గౌరీశంకర్, చిట్ల రామకృష్ణ, రాంపిల్ల సత్తి, సతీష్, పోతిన నిరంజన్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీతోనే ఉంటాం

### వెంపల్లి గౌరీ శంకర్




**విజయవాడ, (జనస్వరం) :** స్థానిక 47వ డివిజన్‌లో వెంపల్లి గౌరీ శంకర్ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ 50వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షుడు పోతిన మహేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పోతిన మహేష్ మాట్లాడుతూ జనసేన పార్టీకి జనాధారణ లభిస్తుందని, అందుకోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. వెంపల్లి గౌరీ శంకర్ మాట్లాడుతూ జనసేన పార్టీతోనే ఉంటామన్నారు. పార్టీ అభివృద్ధి తోడ్పాటు అందిస్తామని తెలిపారు. అనంతరం 50 కేజీల కేకును కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో గుండు జితేంద్ర, జిల్లెల్ల అనిల్, కనకరావు, రాళ్లపూడి గోవింద్, దివాకర్, శంకర్, విజయకుమారి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 10 ఆక్సిజన్ కాన్సెంట్రేటర్స్ అందజేత



**విశాఖపట్నం, (జనస్వరం) :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ 50వ జన్మదిన సందర్భంగా డాక్టర్ సెల్ విభాగానికి విశాఖ పశ్చిమ నియోజకవర్గం ముఖ్య నాయకులు పీలా రామకృష్ణ సహాయ సహకారాలతో సుమారు 10 లక్షలు విలువ గల 10 ఆక్సిజన్ కాన్సెంట్రేటర్స్ అందించడం జరిగింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు శివ శంకర్, బొలిశెట్టి సత్య, డాక్టర్ సెల్ ఛైర్మన్ బొడ్డేపల్లి రఘు చేతుల మీదగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు వన్నెమెడ్డి సతీష్, గుంటూరు లక్ష్మీ నరసింహ మూర్తి, తోట రమేష్, కంఠం రెడ్డి శివ శంకర్, పిల్లా సాయిరాం, టీం జేసీఎఫ్ సభ్యులు, శ్రీకాంత్, మనోహర్, మహీంద్రా, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా పలుకార్యక్రమాలు

**హిందూపురం, (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా హిందూపురం నియోజకవర్గం వ్యాప్తంగా హిందూపురం జనసేన పార్టీ ఇంఛార్జ్ ఆకుల ఉమేష్ ఆధ్వర్యంలో జనసేన నాయకులు, కార్యకర్తలు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం చిన్నమార్కెట్ లో భవన నిర్మాణ కార్మికులకు అన్నదానం, శ్రీనివాసనగర్ వేంకటేశ్వర స్వామి గుడిలో అర్చన, ముద్దిరెడ్డిపల్లి వృద్ధాశ్రమంలో నిత్యావసర సరుకుల పంపిణీ, కొల్లకుంట వృద్ధాశ్రమంలో అన్నదానం, మొక్కలు నాటి, ఆంజనేయస్వామి దేవస్థానం పూజా కార్యక్రమాలు నిర్వహించి, కొట్నూర్ లోని ప్రాథమిక పాఠశాలకు సీపీయూ అందించి విద్యార్థులకు కావలసిన వస్తువులను అందించడం, కొట్నూర్‌లో అనాథాశ్రమంలో అన్నదానం చౌడేశ్వరి కాలనీలో ఇటీవలే గాయపడిన జనసేన కార్యకర్తకు 10 వేలు ఆర్థికసాయం, గురునాథ్ థియేటర్ నందు పెద్దఎత్తున జన్మదిన వేడుకలు, శ్రీనివాస టాకీస్ వెనక వృద్ధాశ్రమంలో అన్నదానం, పరిగి బస్టాండ్ లో పెద్దఎత్తున అన్నదానం, వివర్స్ కాలనీలో విద్యార్థులకు ప్లేట్స్, నోట్ బుక్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో జిల్లా సహాయకార్యదర్శి కొల్లకుంట శేఖర్, మల్లె పూలమధు, చక్రవర్తి, నిమ్మకాయలరాము, లోకేష్, భాస్కర్,



నాగభూషణం, విశ్వనాథ్, నవీన్, ప్రభు, మనోహర్, లింగరాజు, మౌలి, వీరమహిళ ప్రియా మరియు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే చిలమత్తూరు మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో చిలమత్తూరులో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి ఎల్ఐసీ రమణ, మండల నాయకులు చిన్నప్రవీణ్, అంజి, శివ తదితరులు పాల్గొన్నారు. లేపాక్షి మండలం బిసిలమనేపల్లిలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే కేక్ కటింగ్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో లోకేష్, నరేష్, శ్రీనివాస్ పెద్దఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## రహదారుల మరమ్మతులను చేపట్టాలి

### జనసేన పార్టీ డిమాండ్



**ఎమ్మిగనూరు, (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంఛార్జ్ రేఖ గౌడ్ ఆదేశాల మేరకు జనసేన నాయకులు ఎమ్మిగనూరు- కర్నూలు జాతీయ రహదారిని సందర్శించారు. ఈ సందర్భంగా మండల అధికార ప్రతినిధి రాహుల్ సాగర్ మాట్లాడుతూ పబ్లిసిటీ కోసం కోట్లు కుమ్మరించే ఈ రాష్ట్ర ప్రభుత్వం రహదారుల మాత్రం పట్టించుకోవడం లేదని, అభివృద్ధిని గాలికి వదిలేసి ప్రచారాలు చేసుకుంటున్నారని విమర్శించారు. ఎమ్మిగనూరు- కర్నూలు రహదారిపై రోజుకు వేలల్లో వాహనదారులు ప్రయాణం చేస్తారని ఇలాంటి రహదారి మరమ్మతులు చేయకుండా వదిలేయడం ఏమాత్రం సమంజసం కాదని, ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దునిద్ర వీడి రహదారుల మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చేనేత వికాస్ రాష్ట్ర కార్యదర్శి రవి ప్రకాష్, కర్ణం రవి, రషీద్ తదితురులు పాల్గొన్నారు.

### పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా

## అన్నదాన కార్యక్రమం



**నర్సీపట్నం, (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ 50వ పుట్టినరోజు సందర్భంగా విశాఖ జిల్లా నర్సీపట్నం నియోజకవర్గంలో అంజనా దేవి ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పెనుపోతుల నాగు ఆధ్వర్యంలో 500 మందికి అన్నదాన కార్యక్రమం, కేక్ కటింగ్, మొక్కలు నాటడం, మొక్కలు పంచి పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్య, ఇంఛార్జ్ రాజానా వీర సూర్యచంద్ర, అద్దేపల్లి గణేష్ (టౌన్ ప్రెసిడెంట్), అద్దేపల్లి సౌజన్య 9వ వార్డ్ కౌన్సిలర్, జనసేన నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, జనసైనికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జనసేన ఎన్నారై సేవా సమితి కువైట్ వారి ఆధ్వర్యంలో 27వ రోజు సేవా కార్యక్రమాలు

**రైల్వేకోడూరు, (జనస్వరం) :** జనసేన ఎన్నారై సేవా సమితి కువైట్ ఆధ్వర్యంలో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలో భాగంగా 27వ రోజు రైల్వేకోడూరు నియోజకవర్గం వెంకటరెడ్డిపల్లిలో జరిగింది. అభ్యున్నత జనసేన ఎన్నారై సేవా సమితి కువైట్ గౌరవ సభ్యులు బండి హరికృష్ణ, దండు వేణు దాతృత్వంతో కడప జిల్లా రైల్వే కోడూర్ నియోజకవర్గంలోని జనసేన పార్టీ దళిత నాయకులు నగిరిపాటి మహేష్ స్వగ్రామమైన వెంకటరెడ్డిపల్లి అరుంధతి వాడలో 73 నిరుపేద కుటుంబాలకు నిత్యావసర వస్తువుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన రైల్వేకోడూరు జనసేన నాయకులు మర్రి రెడ్డి ప్రసాద్, ఉత్తరాది శివ కుమార్, దండు శ్రీనివాసులు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దండు శ్రీనివాసులు మాట్లాడుతూ నిరుపేద మహిళలకు అండగా ఉండేందుకు జనసేన ఎన్నారై సేవా సమితి కువైట్ చేస్తున్న సేవలు ఎంతో అభినందనీయని, ఈ సందర్భంగా అధ్యక్షులు రామచంద్ర నాయక్, ఉపాధ్యక్షులు పగడాల అంజన్ కుమార్, నాయకులు కంచన శ్రీకాంత్, మాదాసు



నరసింహ, దండు చంద్రశేఖర్, షేక్ అయూబ్ లకు తన అభినందనలు తెలిపారు. జనసేన నాయకులు మర్రిరెడ్డి ప్రసాద్ మాట్లాడుతూ కువైట్ లో ఉంటూ మాతృభూమికి, జనసేన బలోపేతానికి ఎంతో కృషి చేస్తున్న జనసేన ఎన్నారై సేవా సమితి కువైట్ సభ్యులందరూ ఎంతో ధన్యులని, ఈ సందర్భంగా దాతలు బండి హరికృష్ణ దండు వేణుకి ప్రత్యేక అభినందనలు తెలిపారు. పార్టీ నాయకులు నగిరిపాటి మహేష్ మాట్లాడుతూ కోవిడ్ లాక్ డౌన్ నాటి నుండి నేటివరకూ అవిశ్రాంతంగా సేవలు అందించడం ఎంతో స్ఫూర్తిదాయకం అని, మొట్టమొదటిసారిగా మా దళితవాడలో ఇలాంటి సేవా సహాయక కార్యక్రమాన్ని జరిపినందుకు దాతలు బండి హరికృష్ణకి, దండు వేణు గోపాల్ కి, కువైట్ జనసేన ఎన్నారై సేవా సమితిలోని ప్రతి ఒక్కరికీ గ్రామ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేసుకుంటూ వారి సేవలను కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవలు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన శ్రేణులు దండు శ్రీనివాసులు దండు రాజా, విశ్వనాథ్, నవీన్ కుమార్, గ్రామపెద్దలు యన్.గంగయ్య, జనసేన క్రియాశీలక కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

# పెన్నా వంతెన పూర్తయ్యేదెప్పుడో..?

**నెల్లూరు జిల్లా జనసేన నాయకులు**

**నెల్లూరు, (జనస్వరం) :** పెన్నా వంతెన పూర్తయ్యేదెప్పుడో? దశాబ్దాల కాలంగా నత్తనడకన నడుస్తున్న నెల్లూరుకి ప్రతిష్ఠాత్మకమైన పెన్న వంతెన ఎక్కడ ల్యాండ్ అవుతుందో ఇప్పటికీ క్లారిటీ లేదు అని నెల్లూరు జిల్లా జనసేన నాయకులు అన్నారు. అధికార పార్టీ జలవనరుల శాఖ మంత్రి సొంత నియోజకవర్గంలో పనులు కూడా పూర్తి చేయలేకపోతున్నారు. 71 సంవత్సరాలు మించిన వంతెన మీద ఇప్పటికీ రాకపోకలు నగరానికి జరుగుతున్నాయి. 100 కోట్లు నిర్మాణంతో కొత్త వంతెనలో వేసే ప్రతిపాదనలు ఆయనకే తెలియాలి. జనసేన పార్టీ రాష్ట్ర కార్యవర్గం వచ్చిన సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ గారు మరియు సిటీ నాయకులు సుజయ్ బాబు ఆధ్వర్యంలో పెన్నా వంతెన ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2005 లో ప్రారంభమైన పెద్ద వంతెన కాంగ్రెస్, టిడిపి హయాంలో మారుతూ వచ్చిన ఇప్పటివరకూ శంకుస్థాపనకు నోచుకోలేదని దశాబ్దాలు గడుస్తున్నా ఆ పార్టీ ఎక్కడ ల్యాండ్ అవుతుందో కూడా ఇప్పటికీ ఒక అవగాహన లేకుండా పోయిందని, ఈ మధ్య కొత్తగా ప్రతిపాదనలు తెచ్చిన కొత్త వంతెన బ్రిడ్జి ఎటుపోయిందో, 71 సంవత్సరాలుగా ఎన్నో మరమ్మతులకు గురై సిటీకి ఉన్న ఒకే ఒక కనెక్షన్ వంతెన ఏదైనా ప్రమాదాలకు గురి అయితే దానికి కారణం ఎవరని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు గంటా స్వరూప, విజయ్ శేఖర్ కొట్టే వెంకటేశ్వర్లు, కత్తి తిరుమల జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, నగర నాయకులు సుజయ్ బాబు కార్యదర్శులు ప్రశాంత్ గౌడ్, పూసల మల్లేశ్వరరావు, కత్తి తిరుమలతో పాటు జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**విజయవాడ, (జనస్వరం) :** విజయవాడ 48వ డివిజన్ లో బొల్లి అప్పారావు, పైలా రేణు వాసు, తమ్మిన చక్రవర్తి ఆధ్వర్యంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ 50వ జన్మదిన వేడుకలు చాలా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు, పశ్చిమ నియోజకవర్గ ఇంఛార్జ్ పోతిన వెంకట మహేష్, నగర కార్యదర్శి వేవిన నాగరాజు, కనక దుర్గమ్మ ధార్మిక సేవ మండలి సభ్యులు నార్రంశెట్టి కూర్మరావు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యజలి రవి కిరణ్, పిసా నాని, తలది మహేష్, పిసా వెంకటేష్, జనసైనికులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన అధినేత జన్మదిన వేడుకలు



**పలాస, (జనస్వరం) :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు పలాస నియోజకవర్గం మందస మండలం అంబుగాం పంచాయితీలో జనసైనికులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాకుళం జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి కొర్ల కన్నారావు, జిల్లుండ పంచాయతీ జనసేన ఎంపీటీసీ అభ్యర్థి కుప్పాయి గోపాల్ పాల్గొని కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మందస మండలం జనసేన సోల్జర్స్ (ఎంఎంజేఎస్), మందస మండలం జనసైనికులు, అంబుగాం పంచాయితీ జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## 51వ డివిజన్ లో ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు




**విజయవాడ, (జనస్వరం) :** రెడ్డి పల్లి నవీన్ ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో గురువారం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయవాడ నగర అధ్యక్షుడు పోతిన మహేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసిన పోతిన మహేష్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రతిఒక్కరు తమ వంతు కృషి చేయాలని కోరారు. అధికార పార్టీ నిద్ర మత్తులో ప్రజాసంక్షేమాన్ని గాలికి వదిలేసిందని, దేశంలో ఎక్కడా లేని విధంగా రోడ్లు అధ్వాన్నంగా ఉన్నప్పటికీ చలనం లేదన్నారు. ప్రభుత్వం అప్పులు చేయటమే లక్ష్యంగా పని చేస్తుందని ఎద్దేవా చేశారు. ప్రజాసమస్యల పరిష్కారానికి తను ఎప్పుడు అందుబాటులోనే ఉంటానని తెలిపారు. అనంతరం రెడ్డి నవీన్ మాట్లాడుతూ జనసేన అభివృద్ధికి, పార్టీ విజయానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మదన్ కుమార్, ఎల్లారెడ్డి, కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

జనస్వరం
అక్షరమే ఆయుధం
www.janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తపత్రిక (వార సంచిక) నందు మీ వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటన లను మన వార్తా పత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా..? మీ సమస్యలను మా పత్రికలో విన్నవించుకోవాలని అనుకుంటున్నారా..? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ కింది వాటిని పంపించండి

వాట్సాప్ / టెలిగ్రామ్ - 9642067900
జీ మెయిల్ - janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్ సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తా ప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా, చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము..

phone pe / google pay
UPI id : janaswaram@ybl